క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 10గంటల నుంచి ఒంటిగంట వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11కేవీ ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శనివారం స్థానిక ఏఈ మహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. పాత బస్టాండ్, హాజీఖాన్‌పేట ఏరియా, ఎస్పీ ఆఫీస్ తదితర ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు, వ్యాపారస్తులు సహకరించాలని ఏఈ కోరారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కృష్ణా: విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్ అన్నారు. శనివారం మండలంలోని హిందుపూర్‌లో కస్తూర్బా పాఠశాలను స్థానిక ఎంపీడీఓ జానయ్యతో కలిసి ఆయన సందర్శించారు. ప్రధానంగా పాఠశాలలో వాడుతున్న సరుకులు, కూరగాయాలు, ఇతర సామగ్రి నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అంటు రోగాలు ప్రబలకుండగా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ షాలిని, ఉపాధ్యాయులు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నర్వ: సీఎం సహాయనిధి ద్వారా బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండలానికి చెందిన శారదకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.18 వేల చెక్కును ఆయన అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు డి.కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



ఊట్కూరు: మండల పరిధిలోని కొల్లూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం తిరుపతిగౌడ్ కుమార్తె నిత్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణ, పాఠశాల చైర్మన్ జనార్ధనమ్మ, నాయకులు గోపాల్‌రెడ్డి, గోవిందరాజులు, తస్లీం, సుజితాకుమారి తదితరులు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం



నర్వ: బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలపై, హిందువులపై జరుతున్న దాడులకు నిరసన చేపట్టిన మండలంలోని బంద్ ప్రశాంతంగా ముగిసింది. శనివారం హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఉదయం నుంచి వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, కిరాణ దుకాణాలు, వ్యాపారస్తులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హిందు ఐక్యవేదిక సభ్యుడు గుజ్జుల వెంకటేష్, రవీందర్‌సింగ్, రవికుమార్, వావిళ్ల నరేందర్‌రెడ్డి, అశోక్, జగన్నాథం, వెంకటేశ్వర్‌రావు, డా.శంకర్, నర్సన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

నారాయణపేట రూరల్: పట్టణ ప్రజలు శనిత్రయోదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శనివారం బారంబావి శివారులోని శనేశ్వర ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌కు తైలాభిషేకం, నీలిరంగు పుష్పాలు, నల్లటి వస్త్రాలను సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటయ్య, రామ్, శశి, జగదీష్, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





కోస్గి ర్యాలీలో పాల్గొన్న వైద్యులు



మాగనూర్‌లో ..

వైద్యవిద్యార్థినికి న్యాయం జరగాలి

నారాయణపేట రూరల్: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పట్టణంలోని ఆర్‌ఎంపీలు ర్యాలీ చేపట్టారు. ఈ మేరకు.. ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్లకు భద్రత లేకపోవడం దుదృష్టకరమని, చట్టాలను ఎంత కఠినం చేసినా తీరు మారడంలేదని వాపోయారు. వైద్య విద్యార్థిని ఆత్మకు శాంతి కలగాలంటే తప్పకుండా నేరస్తులను పట్టుకుని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, జమీర్‌పాషా, కాశీం, చింతలయ్య, హుస్సేన్, సత్యకుమార్, మతిన్, నాగమణి, సబిత, మీనా, మంజుల, రేఖ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: కోల్‌కతాలోని ఓ ప్రైవేట్ వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థినిపై జరిగిన అమానుష అత్యాచారం నేపథ్యంలో శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్‌ఎంపీ వైద్యులు ఓపీ సేవలను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ మేరకు.. వైద్యులు నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక శివాజీ చౌరస్తాలో మౌనం పాటించారు. పలువురు వైద్యులు మాట్లాడుతూ వైద్యురాలి హత్యకు కారకులైన వారిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటయ్య, పూర్ణచందర్, వైద్యాధికారిణీ కిష్టమ్మ, సబ్ సెంటర్ వైద్యులు సౌందర్య, హరికారెడ్డి, లక్ష్మీ, నర్సమ్మ, నర్సింహారెడ్డి, ఆర్‌ఎంపీ వైద్యులు చంద్రశేఖర్, రామరావు, రఘునాథ్‌రెడ్డి, వెంకట్రాములు పాల్గొన్నారు.



నారాయణ పేటలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌ఎంపీలు

మక్తల్: కోల్‌కతాలో వైద్యవిద్యార్థినిపై జరిగిన ఘోరాన్ని నిరసిస్తూ వైద్య విద్యార్థినులు శనివారం పట్టణంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. విద్యార్థినులకు భరోసా కరువైందని విద్యార్థినిపై అత్యాచారం జరిపి హతమార్చినట్లు వారు ఆరోపించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. డాక్టర్లు సునీత, శ్రీరాం, ఆశప్ప, చక్రధర్, శోభ, బాలనర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, ప్రణేష్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

మాగనూర్: కోల్‌కత్తాలో వైద్యవిద్యార్థినిపై జరిగిన ఘోరాన్ని నిరసిస్తూ శనివారం మండలంలోని మండల ఆర్‌ఎంపీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు.. అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. మండల ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. కళాశాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దారుణమని, వైద్య విద్యార్థినిని దారుణంగా హతమార్చారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, తాయప్ప, రాంచందర్, ఖాజా హుస్సేన్, కృష్ణయ్య, బాలరాజు , విశ్వనాద్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: కోల్‌కతాలోని వైద్య విద్యార్థినిపై పైశాచిక దాడి హేయమైన చర్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల ప్రైవేట్ డాక్టర్ల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ మేరకు.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యలయంలోని సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు అశోకవర్ధన్‌రెడ్డి, శివప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.



మక్తల్‌లో ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు..



మద్దూర్‌లో తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి అందిస్తున్న వైద్యులు

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



పేటలో బహుమతులు అందిస్తున్న పాఠశాల జీహెచ్‌ఎం భారతి తదితరులు



కృష్ణాలో..

నారాయణపేట రూరల్ : పిల్లలకు చిన్నతనం నుంచే బాధ్యతలను తెలిసే విధంగా తల్లిదండ్రులు పెంచాల్సిన అవసరం ఉందని జీహెచ్‌ఎం భారతి అన్నారు. శనివారం మండలంలోని జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థుల చదువు, వారి ప్రగతిని సంబంధిత పేరెంట్స్‌కు వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. బాల్యం నుంచి పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలని, టీచర్లతోపాటు తల్లిదండ్రుల సహకారం ఉంటే ఉత్తమంగా తీర్చిదిద్దే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం తరగతి టాపర్లకు బహుమతులు అందించారు. పాఠశాల చైర్మన్ మణెమ్మ, టీచర్లు విజయ, మధుసూదన్, భానుప్రకాష్, నర్సింహ, నిర్మల, శిరీష, శశిరేఖ, శ్రీదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక సమావేశం

కృష్ణా: మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. హెచ్‌ఎం శేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలతో పాటూ విద్యార్థుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ నాయకులు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, రాధరాణి, లక్ష్మినారాయణ, సహాయకులు ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డీఈఓ అబ్దుల్ ఘనికి వినతి



నారాయణపేట రూరల్: మండలంలోని అప్పిరెడ్డిపల్లి యూపీఎస్ స్కూల్‌లో వలంటీర్లను నియమించాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు శనివారం డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘనికి వినతిపత్రం అందించారు. ఈ మేరకు.. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ.. ఎనిమిది తరగతులకు 166మంది విద్యార్థులు చదువుతున్నారని, ఎనిమిది పోస్టులో ఒకరు మెడికల్ లీవ్‌లో ఉండగా మరో ముగ్గురు బదిలీల్లో మరో చోటికి వెళ్లిపోయారని తెలిపారు. కేవలం నలుగురు టీచర్లతో విద్యాబోధన కష్టమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని వలంటీర్లను నియమించాలని కోరారు. సలీం, కృష్ణ, వివేక్, హన్మంతు పాల్గొన్నారు.

మా టీచర్‌ను మాకు కేటాయించండి

మూతబడే పాఠశాలకు జీవం పోసి ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దిన మా ఉపాధ్యాయుడిని తిరిగి మా గ్రామానికే కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు లక్ష్మిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రామ్మోహన్ శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్, డీఈఓ ఎండీ అబ్దుల్‌ఘనిలను వేర్వేరుగా కలుసుకుని వినతిపత్రం అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాసులు, బాలప్ప, నర్సింహులు, వెంకటేష్, సాయిలు, రమేష్, బీరప్ప, శివప్ప, మల్లేష్, శివరామ్, అమరప్ప, బుగ్గప్ప, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పాల్గొనండి

ఆత్మకూర్: యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని నియోజకవర్గ అధ్యక్షుడు తులసిరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లాకార్యదర్శి రహ్మతుల్లా, పరమేష్ అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో వారుమాట్లాడారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడి స్థానానికి పిన్నంచర్ల హరీష్‌గౌడ్, ఖానాపూర్ వంశీ, తిప్పడంపల్లి భాస్కర్, ఆరేపల్లి రవి, పిన్నంచర్ల కృష్ణ పోటీలో ఉన్నారని తెలిపారు.ఈ నెల 14 నుంచి సెప్టెంబర్ 14 వరకు ఎన్నికల్లో ఐవైసీ యాప్‌లో క్రమసంఖ్య ఓటువేసి గెలిపించాలని కోరారు.

సామూహిక రక్షాబంధన్ వేడుకలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలలతోపాటు మండలంలోని కోటకొండ పీఎస్‌లలో విద్యార్థినులు రాఖీలు కట్టి వేడుకలు చేపట్టారు. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వివిధ తరగతులకు చెందిన అమ్మాయిలు రాఖీలు కట్టి ఒకరికొకరు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మరికల్‌లో రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

నారాయణపేట: దామరగిద్ద మండలంలోని కాన్‌కుర్తి జీపీఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులు రక్షాబంధన్ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉపాధ్యాయులు కవిత, గౌతమి, మౌనిక పాల్గొన్నారు.

మక్తల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు రక్షా బంధన్ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. నగర కార్యదర్శి వంశీ, ఏబీవీపీ కార్యదర్శి వినయ్, సందీప్, మహేందర్ పాల్గొన్నారు.

కోస్గి: పట్టణంలోని మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం రక్షాబంధన్ వినూత్నంగా నిర్వహించారు. యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త మల్లేశం ఆధ్వర్యంలో వృక్షా బంధన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణలో ఉన్న వృక్షానికి రాఖీ కట్టారు. ఈ మేరకు.. జీహెచ్‌ఎం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వేడుకను, పండగను ప్రకృతిని కాపాడే విధంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం చెట్లను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని భూనీడ్, రెనివట్ల ఉన్నత పాఠశాలల్లో శనివారం రక్షాబంధన్ నిర్వహించారు. ఈ మేరకు.. పాఠశాల విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎం రాజునాయక్, వీరయ్య, సతీష్, బ్రహ్మయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం విద్యార్థులు రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఒకరికొకరు రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లేష్, తిరుపతయ్య, రఘు, లక్ష్మీకాంత్‌రెడ్డి, సంతోష్, సుధాకర్, మొన్నయ్య పాల్గొన్నారు.



మక్తల్‌లో..



పేటలో రాఖీ కడుతున్న విద్యార్థులు



దామరగిద్దలో..

అటెన్షన్ ప్లీజ్

పారుతున్న మురుగు..



రోడ్డు పక్కన పారుతున్న మురుగు

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లిలో ప్రధాన రహదారికి ఇరివైపులా డ్రెయినేజీ లేక మురుగు పారుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్ష కాలంలో దోమల బెడదతోపాటు సీజన్ వ్యాధులు వస్తాయని ప్రజలు భయందోళన చెందుతున్నారు. మరోవైపు పందుల బెడద కూడా తీవ్రమవుతుందని అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంప్రదించవలసిన అధికారి: నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, కొత్తపల్లి సెల్: 8125519897

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. బ్యాంక్ లావాదేవీలు, ఇన్సూరెన్స్ పథకాలు, సేవింగ్ అకౌంట్స్, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్‌బీఐ కౌన్సిలర్ చాంద్‌సుల్తానా, కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

వైభవంగా జిహేశ్వర్ జయంతి

నారాయణపేట రూరల్: పట్టణంలోని సద్గురు అవదూత నర్సింహాస్వామి మఠంలో శనివారం జిహేశ్వర్‌స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, బిల్వార్చన, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, భజన సంకీర్తనల మధ్య పట్టణ పురవీధుల గుండా స్వామివారి పల్లకిసేవా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు..

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న బొడ్రాయి నవగ్రహాలను ప్రత్యేక వాహనంలో ఉంచి శనివారం గ్రామ పురవీధుల గుండా మేళతాళాలతో గ్రామస్తులు ఊరేగించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, నూతన విగ్రహాలకు మొదటిరోజు నీటిలో ఉంచడం (జలదివాస్) నిర్వహించారు. అనంతరం వివిధ మఠాల అధిపతుల చేత సోమవారం ప్రతిష్ఠాపన చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నర్సిరెడ్డి, మల్లికార్జునస్వామి, జగదీష్‌గౌడ, శంకర్‌గౌడ, రవి, సిద్దప్ప, జిందప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కలశంను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

పొంచి ఉన్న ప్రమాదం

మరికల్: రాత్రి కురిసిన భారీ వర్షానికి పై నుంచి వచ్చిన వరద రావడంతో ధర్మన్నకుంట ఆనకట్టకు ప్రమాదం పొంచి ఉంది. శనివారం చెరువులోకి భారీగా వరదనీరు రావడంతో అలుగుపారి వరి పొలాలపైనుంచి వెళ్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం విషయం తెలుసుకున్న ఆర్‌ఐ శ్రీశైలం, సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి వెళ్లి చెరువును పరిశీలించారు. కట్ట దిగువనున్న రంధ్రాల నుంచి నీరు లీకేజీ కావడంతో ఆనకట్ట తెగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేశారు. మరోసారి భారీ వర్షం కురిస్తే.. ఆనకట్ట తెగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయకట్టు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఆనకట్టపై నుంచి వస్తున్న నీటిని పరిశీలిస్తున్న ఆర్‌ఐ శ్రీశైలం

సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూర్: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితుడి చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను రికవరీచేసి శనివారం అప్పగించినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. పట్టణానికి చెందిన చిన్నిమధు మార్చి 18న కిరాణషాపులో సరుకులు తీసుకుంటున్న క్రమంలో తన ఫోన్‌కనిపించకుండా పోయింది. ఫిర్యాదు మేరకు పోర్టల్ ద్వారా ఆచూకీ కనుగొని అప్పగించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



మరికల్: మండలంలోని పస్పుల గ్రామానికి చెందిన అంజప్ప, గడ్డం చంద్రప్ప అనే ఇద్దరు వృధులు 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన తండ్రి కుమారుడు భానుప్రసాద్‌గౌడ్, రవికుమార్‌గౌడ్ శనివారం తమకు తోచినంత ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో లింగంగౌడ్, తిమ్మయ్య, రాఘవేందర్‌గౌడ్, గోవింద్, నర్సింహులు, శ్రీను, మహేష్, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.